ప్రజా మంటలు
శనివారం 07 - 03 - 2026

## అంగన్వాడి కేంద్రాలలో బాలమృతం, కోడిగుడ్లు పంపిణీ



**ఇబ్రహీంపట్నం మార్చ్ 6 (ప్రజా మంటలు దగ్గుల అశోక్ ) :**ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలోని అంగన్వాడి మూడవ సెంటర్ కేంద్రాలలో ఆరు నెలల నుండి మూడు సంవత్సరం లోపు పిల్లలకు బాలమృతం, కోడిగుడ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోనుకంటి చిన్న వెంకటి, ఉప సర్పంచ్ జయ నర్సయ్య వార్డ్ నెంబర్ కాళేశ్వరం రాకేష్ , అంగన్వాడీ టీచర్లు పద్మావతి, అంగన్వాడి ఆయా, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ యువసేన ఆధ్వర్యం లో సైన్ బోర్డ్స్

### మార్గ దిక్సూచి ఏర్పాటు



**గొల్లపల్లి మార్చ్ 06ప్రజా మంటలు :**పీపుల్స్ యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో తెలంగాణ మోడల్ స్కూల్ కి సంబంధించి రిక్వెస్ట్ బస్టాప్ మరియు కొత్తపల్లి,బొమ్మారెడ్డి పల్లి, వెళ్ళు మార్గాలకు సూచించి బోర్డ్స్ ఏర్పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు కొత్తపల్లి , బోమ్మరెడ్డి పల్లి గ్రామానికి వెళ్ళు ప్రజలను దృష్టిలో పెట్టుకొని ధర్మారం మోడల్ స్కూల్ రిక్వెస్ట్ బస్టాప్ వద్ద బస్సులు ఆపాలని తద్వారా ధర్మారం నాలుగు వార్డులకు, రెండు గ్రామాలకు రవాణా సులభతరం అవుతుందనే ఉద్దేశ్యంతో బోర్డు ఏర్పాటు బస్సులు నిలుపుదల గురించి పీపుల్స్ యువసేన తరుపున కరీంనగర్ డిపో మేనేజరు కి వినతి పత్రం ఇస్తామని తెలిపారు.అలాగే ముందు మార్గంలో బొమ్మారెడ్డి పల్లి,కొత్తపల్లి మార్గాన్ని సూచిస్తూ సైన్ బోర్డు ఏర్పాటు చేస్తూ,నిత్యం ప్రజలు,విద్యార్థులు సంచరించు స్థలము ఆదర్శ పాఠశాల విద్యార్థులు వెళ్ళు రహదారి కావున ఆ దారిలో విద్యార్థులను,ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే దిష్టి పదార్థాలు వేసి వారి భవిష్యత్తుకు ఆటంకం కలిగించవద్దూ అని పీపుల్స్ యువసేన సభ్యులు కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి, దాగేటి ప్రవీణ్ యాదవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దాగేటీ ఉదయ్ యాదవ్, ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం,వార్డు సభ్యులు సదా వెంకటేష్,బొమ్మగాని సతీష్ పాల్గొని పీపుల్స్ యువసేన కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమం లో పీపుల్స్ యువసేన అధ్యక్షుడు మేకల సంజీవ్ ,ఉప అధ్యక్షులు గాజుల తిరుపతి,జెయింట్ సెక్రటరీ దాసరి లక్ష్మణ్, మరియు సభ్యులు బైకని కొమురయ్య,వనం లక్ష్మణ్,అరుకుటి రాజ్ కుమార్, గుమ్ముల రాజ్ కుమార్, మేడవేని శ్రీనివాస్, డీకొండ శేఖర్ పాల్గొన్నారు.

## జిల్లాలో ఎనిమిదవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం



**జగిత్యాల మార్చి 6 (ప్రజా మంటలు) :**జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది.జనరల్ కోర్సులకు సంబంధించి 4193 విద్యార్థులకు గాను 4138 విద్యార్థులు హాజరు కాగా 55 విద్యార్థులు గైర్హాజరయ్యారు మరియు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 847 విద్యార్థులకు గాను 809 విద్యార్థులు హాజరు కాగా 38 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా 97.95% విద్యార్థులు పరీక్షలు రాశారు. అడిషనల్ కలెక్టర్ శ్రీమతి బిఎస్ లత జగిత్యాల లోని ఎన్ ఎస్ వి ప్రైవేటు జూనియర్ కళాశాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు జిల్లాలోని ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం కలదు కావున అవసరమైన విద్యార్థులు వినియోగించుకోవాలని ఎవరైనా విద్యార్థులు ఈ రోజు పరీక్ష సరిగ్గా రాయకపోయినప్పటికి ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా రేపటి పరీక్షకు సిద్ధం కావాలని, ఎలాంటి అనుచిత నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు.జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, విద్యార్థులు ఏదైనా మానసిక ఒత్తిడి కి లోనవుతున్న వారు టెలి మానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసిమానసిక వైద్యుల సహాయం పొందగలరని జిల్లా పరీక్షల కన్వీనర్ బి. నారాయణ తెలిపారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వందరోజుల కార్యక్రమంలో భాగంగా

**గొల్లపల్లి మార్చ్ 06ప్రజా మంటలు :**గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శనివారం ఉదయం వివిధ వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు జనరల్ ఫిజీషియన్ స్త్రీల వైద్యనిపులు చిల్డ్రన్ స్పెషలిస్ట్ దంతాల స్పెషలిస్టు ఎముకల కండ్లకు సంబంధించిన డాక్టర్లు పరీక్షించి ఉచితంగా మందులు అందజేస్తారని గొల్లపల్లి మండల ప్రజలందరు మహిళలు, వృద్ధులు, పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి వై శ్రీకాంత్ తెలిపారు.

## ఎమ్మెల్యే తో కలిసి వ్యవసాయ శాఖ మంత్రిని

### కలిసిన జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ వాణి



**కరీంనగర్ మార్చి 6 (ప్రజా మంటలు) :**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని కరీంనగర్ లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తో కలిసి మర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల మార్చి 6 (ప్రజా మంటలు) :**రూరల్ మండలం లక్ష్మీ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఆడబిడ్డకు చీర కానుక పెట్టీ శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీ పూర్ గ్రామానికి చెందిన మాదాసు లింగయ్య సత్తవ్వ దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహప్రవేశం సందర్భంగా దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కానుకగా చీర ను అందజేశారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవిత,ఉప సర్పంచ్ సత్తిరెడ్డి, ఎంపీడీవో రమాదేవి, మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చెరుకు జాన్,రాజీరెడ్డి,గంగన్న,రాజేష్,బోనగరి నారాయణ, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన పలువురుపై కేసు నమోదు

**గొల్లపల్లి మార్చ్ 06ప్రజా మంటలు :**బుగ్గారం మండలం చిన్నపూర్ గ్రామానికి చెందిన ధమ్మ తిరుపతిని అదే గ్రామానికి చెందిన గట్టు గంగారాం చిన్నపూర్ బస్ స్టాండ్ వద్ద కులం పేరుతో దూషించి గొడవ జరిగిన అనంతరం తిరుపతి తన ఇంటికి వెళ్తుండగా, గట్టు గంగారాం అతనిని ఎలాగైనా చంపాలని ఉద్దేశం తో ధమ్మ తిరుపతి ఇంటికి వెళుతున్నట్టు తెలుసుకొని తన తమ్ముడు గట్టు గంగాధర్, తన కుమారుడు గట్టు గణేష్, మరియు అతని బంధువు గట్టు శ్రవణ్ కు ఫోన్ చేసి జరిగిన విషయాన్ని తెలియజేసి, తిరుపతిని ఎలాగైనా చంపాలని వారిని ప్రేరేపించాడు. ఆ ప్రణాళిక ప్రకారం తిరుపతి ని వెతికి పట్టుకుని చేతులతో చెప్పుతో తల, చేతులు, కాళ్లపై కొట్టగా, అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి.దర్యాప్తులో బాగంగా గట్టు గంగారాం అతని తమ్ముడు గట్టు గంగాధర్, కుమారుడు గట్టు గణేష్ అతని బంధువు గట్టు శ్రవణ్ కలిసి ధమ్మ తిరుపతిని హత్యయత్నం చేసినారు అని నిర్ధారించబడ గా, ఈ కేసులో ప్రస్తుత సెక్షన్లకు అదనంగా దీచీూ చట్టంలోని 109(1) సెక్షన్ ను చేర్చారు ఈ కేసుకు సంబంధించి పూర్తి దర్యాప్తు చేస్తున్నట్లుసీఐ రామ్ నరసింహ రెడ్డి తెలిపారు.

## "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక"

### 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక

### కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల మార్చ్ 6 (ప్రజా మంటలు) :**"ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక" లో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని శుక్రవారం జగిత్యాలలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేయాలని ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ముఖ్యంగా పట్టణ పరిశుభ్రత (శానిటేషన్) అంశంపై చర్చించారు. పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరచి, ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం అధికారులు వార్డుల్లో తిరిగి డ్రైనేజీ వ్యవస్థ, నల్లా నీటి సరఫరా పరిస్థితులను పరిశీలించారు. అలాగే వార్డుల్లో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను కూడా పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణాల్లో పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ, గృహ నిర్మాణం వంటి ముఖ్యమైన సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించనున్నట్లు తెలిపారు.99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమన్వయంతో అమలు చేసి జగిత్యాల పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రత్యేకంగా పట్టణాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడం, కార్యాలయాల పరిశుభ్రత, పన్నుల వసూళ్లు, ఫైళ్ల క్లియరెన్స్,తాగునీటి సరఫరాను నిరంతరం అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను వార్డుల సందర్శన ద్వారా గుర్తించి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ స్పందన, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వినికిడి లోపం చిన్నారులకు హియరింగ్ ఎయిడ్స్ పంపిణీ


### గాంధీలో వరల్డ్ హియరింగ్ డే సెలబ్రేషన్స్..



**సికింద్రాబాద్, మార్చి06 (ప్రజామంటలు): :**వరల్డ్ హియరింగ్ డే సందర్బంగా గాంధీ మెడికల్ కాలేజీ అలుమ్ని ఆడిటోరియంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మీనాక్షి వెంకట రామన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఐదు సంవత్సరాల లోపు 30 మంది వినికిడి లోపం కలిగిన చిన్నారులకు ఉచితంగా హియరింగ్ ఎయిడ్ పరికరాలను అందచేశారు. అలాగే గాంధీ ఆసుపత్రిలో ఉచితంగా కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేయించుకున్న చిన్నారులకు రెండో చెవికి అనువైన హియరింగ్ ఎయిడ్స్ కూడ అందచేశారు. పిల్లల వినికిడి సమస్యలకకు అనుగుణంగా ఈ హియరింగ్ ఎయిడ్స్ ను ప్రత్యేకంగా ప్రొగ్రామ్ చేసి, చెవిలో సరిగ్గా అమర్చుకునేలా మోల్డ్స్ ను కూడ అందచేశారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన దేవనార్ అంధుల స్కూల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సాయిబాబాగౌడ్ మాట్లాడుతూ..పిల్లల్లో వినికిడి లోపాన్ని గుర్తించేందుకు గాను గాంధీ ఆసుపత్రిలో నవజాత శిశువులకు ఉచితంగా వినికిడి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వారికి హియరింగ్ ఎయిడ్స్ కూడ ఉచితంగా ఇస్తున్న మీనాక్షి వెంకట రామన్ ఫౌండేషన్ నిర్వాహకుల సేవలు అమూల్యమైన మైనవని ప్రశంసించారు. స్క్రీనింగ్ లో లోపాలు కనిపిస్తే, రెండు నెలల వయసు లోనే వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. వినికిడి లోపం నిర్ధారణ అలయితే హియరింగ్ ఎయిడ్స్ అమర్చడంతో పాటు పిల్లలు వినడం, మాట్లాడటం , బాషను నేర్చుకునేలా ఎర్లీ ఇంటర్వేన్షన్ శిక్షణ కూడ ఇస్తారని గాంధీ ఇంచార్జీ సూపరింటెండెంట్ ప్రొపెసర్ శోభ పేర్కొన్నారు. అంధులకు ఉచితంగా విద్య, వసతి సౌకర్యాలను కల్పిస్తూ, వేలాది మంది అంధుల్లో (విజువల్ ఛాలెంజ్ డ్) వెలుగులు నింపుతున్న దేవనార్ స్కూల్ ఫౌండర్ చైర్మన్ పద్మశ్రీ డా.సాయిబాబా గౌడ్ ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అలాగే కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలను విజయవంతంగా చేస్తున్న గాంధీ ఈఎన్టీ హెచ్ఓడీ ప్రొ.భూపేందర్ సింగ్ రాథోడ్ ను సత్కరించారు. అభిషేక్ కు మీనాక్షి ఫౌండేషన్ ఛాంపియన్ అవార్డు :ప్రమాదంలో రెండు కళ్ళు కోల్పోయినప్పటికీ, ఒక చెవి వినికిడి లోపం ఉన్నప్పటికీ మానసికంగా కుంగుబాటుకు లోనుకాకుండా కష్టపడి ప్రస్తుతం ఢిల్లీ లా యూనివర్సిటీ ఫైనల్ ఇయర్ న్యాయవాద కోర్సును చేస్తున్న నల్లగొండ కు చెందిన అభిషేక్ కు మీనాక్షి ఫౌండేషన్ ఛాంపియన్ అవార్డు2026 ను అందచేశారు. నెలకు లక్షన్నర జీతంతో కార్పొరేట్ జాబ్ వచ్చినప్పటికీ అది కాదని, ప్రస్తుతం ఐఏఎస్ సివిల్ కూడ ప్రిపేర్ అవుతున్న అభిషేక్ చూపులేని వారందరికి ఓ రోల్ మోడల్ అని వక్తలు ప్రశంసించారు. కార్యక్రమంలో ఇంకా ఆరోహ బ్లడ్ సెంటర్ ఫౌండర్ డా.అధితి కిషోర్, మీనాక్షి ఫౌండేషన్ ఫౌండర్ జీవీ సేతురామన్, ట్రస్టీ వసంత సేతురామన్, డైరెక్టర్లు మురళీ నటరాజన్,ప్రసాద్ రావు, వెంకటరామన్,జనహిత సేవా ట్రస్ట్ నిర్వాహకులు నరసింహామూర్తి ,అమెరికాలోని ఫ్లోరిడా యూనివర్శిటీజీరియాట్రిక్ డాక్టర్ సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

## గోదారి పుష్కర ఘాటు నిధుల కోసం ఎమ్మెల్యేకు వినతి పత్రం

### అందజేసిన మంగేల గ్రామస్తులు



**బీర్పూర్ మార్చి 6 (ప్రజా మంటలు) :**మండలం మంగేలా గ్రామంలో గోదావరి నది పుష్కరాల నిమిత్తం గోదావరి నది వద్ద పుష్కర ఘాటు ఏర్పాటు చేయాలని మరియు గ్రామం నుండి గోదావరి పుష్కర ఘాటు వరకు రోడ్డు కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్లో కలిసి వినతిపత్రాన్ని అందజేసిన మంగెల గ్రామ ప్రజాప్రతినిధులు,నాయకులు,ప్రజలు.ఈ కార్యక్రమంలో మాజీ కే డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,సర్పంచ్ బనక సతీష్, ఉపసర్పంచ్ దగ్గుల వీరేశం వార్డు మెంబర్లు చుంచు మల్లేశం,బసనవేణి రాజన్న, పసే రాజేశ్వరి, గురునాథం మల్లేశం, మాజీ ఎంపీటీసీ లస్మయ్య మాజీ సర్పంచ్ శంకర్,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బూస మల్లేశం, గురనాథం రాజన్న, రాయమల్లు,నారాయణ,శంకర్, గంగాధర్, నగేష్,రాపెల్లి రాజన్న, శ్రీనివాస్, లక్ష్మణ్, దుంపేట సతీష్,గణేష్ రవీందర్ రావు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలకు కాలినడకన కల్వకుంట్ల కవిత, వరలక్ష్మి



**సికింద్రాబాద్, మార్చి 6 (ప్రజా మంటలు):**ఢిల్లీ లిక్కర్ కేసులో క్లీన్ చీట్ రావడంతో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తిరుమల వెంకన్న స్వామికి మొక్కు చెల్లించుకున్నారు. ఈ మేరకు శుక్రవారం జాగృతి నాయకులతో కలిసి ఆమె కాలినడకన తిరుమలకు చేరుకొని, స్వామివారిని దర్శనం చేసుకున్నట్లు తనతో వెంట వెళ్లిన తెలంగాణ జాగృతి ఉపాధ్యక్షురాలు, స్టీరింగ్ కమిటీ సభ్యురాలు డాక్టర్ మంచాల వరలక్ష్మి తెలిపారు. లిక్కర్ కేసు నుంచి కడిగిన ముత్యంలా నిర్దోషిగా బయటకు వచ్చిన సందర్భంగా కవిత స్వామివారికి ఇలా మొక్కులు చెల్లించుకున్నట్లు డాక్టర్ వరలక్ష్మి మంచాల చెప్పారు. రాబోయే కాలంలో తెలంగాణ ప్రజల సేవలో కవిత తరించాలని, మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని స్వామివారిని మొక్కుకున్నట్లు వరలక్ష్మి పేర్కొన్నారు.

## జయదేవ్ పేట లో గంజాయి పట్టివేత ఇద్దరు నిందితుల అరెస్ట్



**గొల్లపల్లి, మార్చ్ 06 (ప్రజా మంటలు):**వెల్గటూర్ మండలం జగదేవపేట గ్రామ శివారులో పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో గంజాయి పట్టుబడింది. ఈ ఘటనలో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో కొండాపూర్ గ్రామానికి చెందిన బోరకుంట వెంకటేష్, కనుకుంట్ల కళ్యాణ్ నిషేధిత గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుండి సుమారు 60 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కుమార్ మాట్లాడుతూ యువత ఎలాంటి మత్తు పదార్థాలు, గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసలు కాకూడదని సూచించారు. నిషేధిత గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను ఎవరైనా వినియోగించినా, సరఫరా చేసినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల గురించి సమాచారం ఉన్న వారు పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## కష్టాలకు ఎదురొడ్డి సేవా మార్గంలో మన పావని

### ప్రతి నెల తన సగ భాగం జీతం సేవ పనులకు

### అందరికీ ఆదర్శంగా పావని





**సికింద్రాబాద్, మార్చి 06 ( ప్రజామంటలు):** సికింద్రాబాద్ కు చెందిన ఓ. పావని.... జీవితంలో చిన్నప్పుడే ఎన్నో కష్టాలు ఎదురయ్యాయి. చదువుకునే రోజుల్లోనే కుటుంబ సమస్యలు, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఆమెను చుట్టుముట్టాయి. కొన్ని రోజులైతే ఆకలితోనే గడపాల్సి వచ్చింది. అయినా ఆ పరిస్థితులకు తలొగ్గకుండా చిన్నపిల్లలకు ట్యూషన్లు చెబుతూ, పార్ట్‌టైమ్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ తన చదువును కొనసాగించింది. కష్టపడి ఎం. ఫార్మసీ పూర్తి చేసింది.చదువు పూర్తయ్యాక "నాకు ఎదురైన కష్టాలు మరెవరికీ రావద్దుడ ఆకలితో ఎవ్వరూ ఉండకూడదు" అనే సంకల్పంతో సమాజసేవ దారిని ఎంచుకుంది. ఈ ఉద్దేశంతో స్కై ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థలో వైస్ ప్రెసిడెంట్‌గా చేరి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.ప్రస్తుతం ప్రైవేట్ ఉద్యోగం చేస్తూనే తన జీతంలో సగభాగాన్ని సేవ కార్యక్రమాలకు వెచ్చిస్తోంది. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం, అవసరమైన వారికి సహాయం చేయడం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తోంది."ఆకలితో ఎవ్వరూ ఉండకూడదుడ ప్రతి అమ్మాయి ధైర్యంగా ఉండాలి. ఎలాంటి కష్టాలు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలి" అనే నినాదంతో పావని తన సేవా ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. నేటి సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది...

## ఇన్‌స్టా ప్రేమ ప్రియుడి కోసం దొంగగా మారిన యువతి

### పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు

### ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన ప్రియుడి కోసం దొంగగా మారిన యువతి

### ఖరీదైన బైక్ కొనివ్వాలని డిమాండ్ చేయడంతో తల్లి నగలు చోరీ

### బంగారం అమ్మగా వచ్చిన డబ్బుతో ప్రియుడికి స్పోర్ట్స్ బైక్ గిఫ్ట్

### తల్లి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు.. విచారణలో నిజం ఒప్పుకున్న కూతురు

### సోషల్ మీడియా పరిచయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసుల హెచ్చరిక



సోషల్ మీడియా మోజులో పడి యువతరం దారితప్పుతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన ప్రియుడి కోసం ఓ యువతి ఏకంగా కన్నతల్లి దాచుకున్న బంగారాన్నే దొంగిలించి, ఖరీదైన బైక్‌ను బహుమతిగా ఇచ్చింది.వివరాల్లోకి వెళితే... గంభీరావుపేట మండలానికి చెందిన ఓ యువతికి, ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడితో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం ఏర్పడింది. కొద్దిరోజులకే ఈ పరిచయం ప్రేమగా మారింది. అయితే, ఆ యువకుడు ఆమె అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని లబ్ధి పొందాలని చూశాడు. తనకు ఓ ఖరీదైన స్పోర్ట్స్ బైక్ కొనిస్తేనే ప్రేమను కొనసాగిస్తానని, లేకపోతే సంబంధం ఉండదని షరతు పెట్టాడు. ప్రియుడి మాటలకు లొంగిపోయిన ఆ యువతి, అతని కోరిక తీర్చేందుకు సిద్ధపడింది.అయితే, తన వద్ద అంత డబ్బు లేకపోవడంతో అడ్డదారి తొక్కింది. ఇంట్లో తల్లి భద్రంగా దాచుకున్న బంగారు ఆభరణాలను ఎవరికీ తెలియకుండా దొంగిలించింది. వాటిని విక్రయించగా వచ్చిన డబ్బుతో ప్రియుడు అడిగిన విలాసవంతమైన బైక్‌ను కొనుగోలు చేసి బహుమతిగా ఇచ్చింది. కొన్ని రోజుల తర్వాత ఇంట్లో బంగారం కనిపించకపోవడంతో తల్లి ఆందోళన చెందింది. ఇంట్లో ఎంత వెతికినా ఆభరణాలు దొరకకపోవడంతో అనుమానంతో ఎల్లారెడ్డిపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఇన్‌స్టా కన్నకూతురే ఈ పని చేసిందని తెలిసి ఆ తల్లి షాక్‌కు గురైంది. ఈ ఘటనపై స్పందించిన పోలీసులు, సోషల్ మీడియాలో అపరిచితులతో స్నేహం చేసేటప్పుడు యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

